# నో రూమ్

వెన్నెల పిండి ఆరవేసినట్లు లేదు. నగరం క్రొత్తగా వుంది... అత్తవారి యిల్లులాగ.

"రూమ్ కావాలి"

"సింగిలా, డబులా"?

తగిన వ్యవధిలో జవాబు రాకపోయేసరికి తలెత్తి చూసేడు ఒంటి కంటి గుమాస్తా.

అతడి మసక కంటికి నూకరాజు వేషం హనీమూన్ పెండ్లికొడుకు వేషంలా కనిపించలేదు. పక్కనున్న పల్లెపిల్ల కన్నెపిల్లలా కనిపించింది. రెండో కంటితో ఎంత వెతికినా పెట్టె, బెడ్డింగ్ కనీసం చేతి సంచైనా కనిపించలేదు.

కాబట్టి...

"లేదు"

"ఏవిటి"

"రూమ్ లేదు"

అంతఃపుర ద్రోహిగా అనుమానించి, చిన్నయింటి పెద్దవీరుని అటకాయించే రాజుగారి బావమరిదిని గుర్తు చేస్తున్నాడు గుమస్తా.

తను చేయబోయిన ప్రభుద్రోహమేమిటో తెలియలేదు నూకరాజుకి. క్షణ కాలం నివ్వెరపడి నించున్నాడు. తరువాత "మధ్యలో ఖ్యాకూసుగాడెవడు" అనిపించగా కోపం ముంచుకొచ్చింది.

కానీ ఆసరికే గుమాస్తా బుట్ట క్రాఫింగ్ ముందుకు వంగి కూడికల లెక్కల్లో కూరుకు పోయింది. నూకరాజు వేడి కళ్లలోంచి వచ్చే వాడి చూపులు వాడి ఆవదం తలమీద జారిపోతుండడం గమనించి పక్కనున్న దేవుళ్లు మీదికి తిప్పేడు.

దేవుళ్లు కళ్లల్లో అతడికి ఢీకొనడానికి ఏమీ కనిపించలేదు. అతడు వేసుకొన్న కాకి గుడ్డలు అతడిలాగే నలిగి నలిగి చిరగడానికి సిద్ధంగా వున్నాయి. అతడి మూపురం కాడిని మోసి మోసి కాయలు పక్కలను జార్చుకుంటున్న ముసిలి ఎద్దు మూపురంలా వుంది. గుమాస్తా మీది కోపం అతడి దగ్గరకు వచ్చేసరికి అసహ్యంగా మారిపోయింది.

"టక్ టక టక" మంటూ బూట్లా మెట్లు కొట్లాడుతుండగా వీధిని పడ్డాడు నూకరాజు. అతని వెంటనున్న అమ్మడు అతడి నీడలాగే అడుగులు వేసుకుంటూ వెంట నడిచింది.

"ప్రతి తొత్తుకొడుక్కూ ఇదే వేషమై పోయింది."

గుమాస్తా ఎవర్ని తిట్టాలన్నా వాళ్లు వెనుతిరగ్గానే తిడతాడు. వాళ్లు తిరిగి వచ్చి తంతారన్నట్లు భయపడిపోతాడు దేవుడు.

"ఆడెవడంటావ్?"

దేవుడికి తెలియదు. అయినా గుమాస్తా ప్రశ్నడిగేక ఏదో ఒక జవాబివ్వడం అతనికి అలవాటు.

"ఆడెవడో నేన్చెప్పలేనుగానీ ఆ పిల్లకాయి

## కాళీపట్నం రామారావు

### పాత బంగారం

మాత్రం ఆడిగి పెళ్లవే."


"నువ్వాళ్ల నెరుగుదువా?"

"నేనెరగను. ఆ పిల్లదాని మెడలో తాళి బొట్టుంటే అన్నాను" నానుస్తూ అన్నాడు.

"అందరి మెడలోనూ ఉంటుంది తాళిబొట్టు! అది ఆడే కట్టిందని దాని మీద రాసుందా?"

"నువ్వు కట్టిన్దాని మీద మాత్రం రాసికట్టినావురా నాయాలా?" అనుకున్నాడు దేవుళ్లోని దేవుడు. బయటకు మాత్రం ఏ మాటా అనకండా తుండుగుడ్డ దులిపి భుజాన వేసుకున్నాడు.

భోజనానికి బయలుదేరిన దేవుడు మెట్లు దిగేసరికి మొదటి ఆట సినిమాలు చూసిన, రెండో ఆట సినిమాలకు పోయేజనంతో కార్లూ, బస్సులూ రిక్షాలుగా వుంది రోడ్డు. ఎదురుగా రోడ్డుకవతల కిళ్లీకొట్టు మీద జనం పురుగుల్లా మూగుతున్నారు. నల్లగా నీడలా ముసిరేజనం, తెల్లగా వెన్నెల కన్నా తెల్లగా కురిసే వెలుగు. ఆ పిల్లదీ పిల్లోడూ అక్కడే వున్నారు. అక్కడ మూగే జనంవంక అబ్బురంగా చూస్తూ నించున్నది అమ్మడు. ఆ కుర్రాడి చూపులు ఇంకా లాడ్జింగ్ హౌస్ మీదే వున్నా



యి. "పాపం!" అనుకున్నాడు దేవుడు.

భోజనమై చుట్ట వెలిగించి చంకన దుప్పటి గుడ్డా, తలని తువాల చుట్టతో దేవుడు గుడిసె వెలువడేసరికి వెన్నెల జాముచ్నర పొద్దెక్కి కురుస్తున్నది. చుట్టూ ఓసారిచూసి పదిన్నరవ్వాలను కున్నాడు దేవుడు.

అతడు మున్నూట అరవైరోజులూ ముప్పొద్దులూ బయటికి బయలుదేరినప్పుడల్లా టైము అంచనా కడుతూనే వుంటాడు. దొరికిన చోటల్లా గడియారంతో సరిచూస్తుంటాడు. సాధారణంగా అతని అంచనాలు తప్పుకావు.

కైరాతీ మెట్లమీంచి క్రింద వెలుగుతున్న నగరాన్ని చూశాక "అంతే... పదిన్నర" అని ధ్రువపరచుకొన్నాడు మరోసారి. ఆ మెట్ట ఊరికి ఉత్తర చివర వున్నది. దానిమీద పాకలు దాటేక బంగళాలే తప్ప ఊరు లేదు. పడమట సరిహద్దుకి మైలుదూరంలో పెద్ద ఫ్యాక్టరీ, వెనక చిన్న కాలనీ ఉన్నాయి. ఫ్యాక్టరీ నుంచి టౌనులోకి, అటు వాయవ్య మూలగా రైల్వే కూడలికీ, మెలికలు తిరుగుతూ పోయే రోడ్లమీద దగ్గరౌతూ దూరమౌతూ ఊర్లో కొకటీ, స్టేషను కొకటీ రెండు లారీలు కాబోలు పరుగెడుతున్నాయి. ఇళ్లల్లో చాలావరకూ లైట్లు ఆరిపోయేయి. నగరం చీకటి మాసికల్లా కనపడుతోంది.

అడుగులో అడుగు వేసుకొంటూ దేవుడు లాడ్జింగ్ హౌస్ చేరేసరికి ఎలా లేదన్నా పద కొండూ పదకొండుంపావు అవుతుంది.

నడుస్తూ వున్న దేవుడికెదురుగా ఓ జంట గబగబ వస్తున్నారు. ఊరికి దక్షిణపు చివర హాలునుంచి వస్తున్నారనుకున్నాడు దేవుడు. ఆ ఆడమనిషి చేతిలో ఒక చంటి పిల్లా, అతగాడి భుజాన మూడేళ్ల కుఱ్ఱాడూ ఉన్నారు. నెమరుకు వచ్చిన హాస్య సన్నివేశాల నన్నిట్నీ పెద్ద గొంతు

శ్రీ కాళీపట్నం రామారావు గారు కారా మాష్టారుగా తెలుగు పాఠకులకు చిరపరిచితులు. 1943లో 'ప్లాటుఫారమో?' అనే కథతో తన రచనా వ్యాసంగం ప్రారంభించిన కారా మాష్టారు కథారచయితగా సుప్రసిద్ధులు. వీరి కథలలో కల్పనపాలు తక్కువగాను, యధార్థ జీవిత చిత్రణ ఎక్కువగానూ ఉంటుంది. 1970 నుంచీ విరసం సభ్యునిగా ఉన్న వీరు విరసం సభ్యుల పట్ల ప్రభుత్వ విధానాలకు నిరసనగా తన 'యజ్ఞం' కథల సంపుటికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డ్ (1974) ని తిరస్కరించారు.

'యజ్ఞంతో తొమ్మిది' కథాసంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (1995), జనపీఠ అవార్డు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి హంస అవార్డు(1999) అందుకున్నారు. 'యజ్ఞం' సినిమా కథకుగాను రాష్ట్రప్రభుత్వ 'బంగారు నంది' అవార్డు లభించింది.

శ్రీకాకుళంలో వీరు ఏర్పాటుచేసిన 'కథా నిలయం' గురించి కూడా అందరికీ తెలిసిందే. తెలుగులో వచ్చిన కథలను సేకరించి ఒకేచోట ఉంచాలనే సంకల్పంతో రూపుదిద్దుకున్న 'కథా నిలయం' ఇప్పటికే 20 వేలకు పైగా కథలు, 2 వేలకు పైగా కథకుల వివరాలు సేకరించింది. 5 వేలకు పైగా కథా సంపుటాలు ఇక్కడ భద్రపరచబడ్డాయి.

'నో రూమ్' అనే ఈ కథ 1968 సంవత్సరంలో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించబడింది. తరువాత ఎమ్. శేషాచలం & కో., వారి '1968 కథానికల సంకలనం'లోను, 1973 లో నేషనల్ బుక్‌ట్రస్ట్ వారి 'కథాభారతి' కథానికలు సంకలనంలోనూ ప్రచురించబడింది.

'తీరని కోర్కెలు తీర్చుకోవడానికి అవకాశాలు లేని ఈ సామాజిక వ్యవస్థ కొందరిని శాశ్వతంగా బానిసలుగా మార్చి, వారిలో వారు ఎలా తలపడేటట్లు చేస్తుంద'నే సత్యాన్ని పాఠకుల గుండెల్లోకి దూసుకుపోయేలా వివరించిన ఈ కథని 'పాత బంగారం' శీర్షికన మా పాఠకులకు అందిస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నాం.

తో వర్ణిస్తోందావిడ. ఒక వంక నడకలో ఆయాసం, రెండవ వంక మనసానందం - ఉక్కిరిబిక్కిరౌతోంది.

"ఆ కుర్రదీ కుర్రోడూ ఏమైపోనారో?" అనుకున్నాడు దేవుడు.

ఇంకో లాడ్జిలో ఎక్కడో గది సంపాదించుకోవచ్చు. దొరక్కపోతే! ఉన్న వూరువాళ్లైతే రెండో ఆట సినిమా ఏదేనా చూచుకొని రిక్షా యెక్కి వచ్చు. పొరుగూరువాళ్లైతే తెల్లార్లూ ఏ సత్రవ్ అరుగుమీదో గడపాలి పాపం.

ఈ కాలపు కుర్రోళ్లు పూర్వపోళ్లలా మరీ మాలోకాలు కార్లే అనుకున్నాడు దేవుడు.

దేవుళ్లుకు ఈ కాలంలో కుర్రాళ్లలో కనిపించే చొరవా, బతకడంలో వాళ్లకుండే సరదా చూస్తే చాలా యిష్టం. వారవంతా ఏ ఆయిలింజ నాల్లో పన్జేసినా, ఏకాడ కూలిబతుకు బతికినా, ఆదివారం వచ్చేసరికి ఆ మురికి గుడ్డలొదిలేసి మడతగుడ్డల్లో దూరిపోతారు. ఆనాడు వాళ్లింకా మహరాజు కొడుకులో, మార్వాడీ మనవలో పోల్చుకోలేం. రోజల్లా క్లబ్బులూ కబుర్లూ ఆటలూ పాటలూ పొద్దోతే సినిమాలు. బేడా పరక టిక్కెట్టుగాడు కూడా దొరకడం నేదంటే మేడ మీద టిక్కెట్టు కొయ్యేస్ - అంటాడు. రేపు నీది కాదన్నట్టు.

పోతిరాజు అన్నది అక్షరాల నిజం అనిపిస్తది దేవుడికి.

కూలోడు కూడబెడితే మేడగడతాడన్నది ఎన్నడూ జరగని పని. ఎన్ని ఏకులు వడికితే బూబమ్మకు పోగులొస్తాయి - అని సామెత. అందుచేత ఉన్న దాంట్లో దొరికినకాడికి అనుభవించిందే ఆడికి దక్కుడు. ఈ సంగతి తెలిసీ తన వంటివారికి చెయ్యాలంటే చేతులు రావు. పోతిరాజులూ, ఆడిలాంటి కుర్రోళ్లూ సాహసవంతులు.

పోతిరాజులంటే ఇప్పుడు దేవుడు పనిచేసే లాడ్జింగు హౌస్ కట్టిన మేస్త్రీల్లో ఒకడు.

పేరుకు ముసలిమేస్త్రీని పెద్దమేస్త్రీ అనేవోరు కానీ అసలు పని పురమాయిం పూ, అజమాయిషీ అంతా పోతిరాజుదే.

నిండా ముప్పై ఏళ్లుండవు. కానీ ఆడికి పనెంత బాగా తెలుసో మనుషుల్చేత పనిచేయించుకోవడం అంత బాగా తెలుసు. సమయం వొచ్చినప్పుడు కూలీలనెంత ఊదరగొట్టి పనిచేయించేవాడో సందర్భం వొచ్చినప్పుడు ఆళ్లనంత వెనకేసుకు వచ్చేవోడు. పెద్దమేస్త్రీ కాదు కాంట్రాక్టరైనా ఆడే యాడికి జడవాలన్నది ఆడితాలూకా సిద్ధాంతం.

"ఈ లెంజా కొడుకుల్కి మనం తలొంచేదేందిరా? మనం ఆళ్లని పెంచుతున్నావా, ఆళ్లే మనని పెంచుతున్నారా ఆలోచించు. ఈ మేడేవుంది. మీరూ మేమూ ఈ కంట్రాక్టరు గాడ్దికొడుకూ కలిసి కడుతున్నాం. పూర్తయిన్నాటికి నీ దగ్గిరేం మిగులుద్ది? నా దగ్గిరేం మిగులుద్ది? కంట్రాక్టరుకంత మిగలాలంటే ఎవడెవడిక్కావాలి?

నువ్వో నేనో మరింకొకడో కూలోడుంటే అప్పుడు కంట్రాక్టరున్నాడు. ఆడు లేకపోయినా పని కావలిసిన గాడిద కొడుకులు అత్తెల్సినోళ్ల దగ్గిరికి, వాళ్లొంచి అది చేసే వోళ్ల దగ్గిరికీ రావలసిందే.

అందుచేత ఆ గాడిదకొడుకే మనికి జడవాల!"

ఇదే కాదు పోతిరాజు వాదనలన్నీ ఇలాగే ఉంటాయి.

కానీ ఆడి యజమాని ఆడికన్నా లోకం చూసినోడు. ఈడి సంగతి పసిగట్టగానే ఈడెనక

తైనాతీగా మనిషినుంచేడు. ఆడు టీ అంటే టీ, టిఫినంటే టిఫిన్, సిగిరెట్టంటే సిగిరెట్టు పేకెట్టు - రేడీగుండాలన్నాడు. వొచ్చినప్పుడల్లా సిన్నా పెద్దా ముందు ఆడినీ ఆడి పనోడితనాన్నీ మెచ్చుకునేవోడు.

ఒకపాలి మేడమీద ఎంటిలేటర్లలో డిజేన్లు సెక్కుతూ భోజనంకూడా మానుక్కూకున్నాడు పోతిరాజు. సింహాలని ఓ ఆడ గుంటుండేది. అది మా కాన్ది. అదన్నదిగదా-

"ఔనయ్యా మేస్త్రీ... నువ్విన్ని కబుర్లు సెపతావు గదా. నీకీ టీలు, టిపెను, సిగిరెట్లూ, గిగిరెట్లూ ఉబ్బరగ ఎందుకందుతున్నాయో తెలీదా?"

"నేను యీడిచ్చే టీల కోసం, టిపెన్లకోసవే ఈపనంతా సేస్తున్నాననటే? అలాగే అనుకుంటే ఆ యిచ్చినోడు ఎంత ఎర్రిమొకవో నువ్వూ అంత ఎర్రిలెంజవి-"

అంటూ సిగిరెట్ ముట్టించి తలెత్తి పొగదాని మొగమ్మీదికి ఒదుల్తూ అన్నాడు.

"మేస్త్రీకింత రేటని ఆడిస్తాడు. ఆడిచ్చిన దానికి సరిపడే నేను నా పనీ యివ్వొచ్చు. కానీ నేనంతకన్నా కరీదైన పని చెయ్యగల్ను. నా పనికి ఇలవకట్టి ఇచ్చే గాడిదకొడుకు లేడు. మరేం జేసుకోవాలా నాపనీ - దాసుకోవాల, దాసుకుందును. రేప్పొద్దున సూసినగాడిదకొడుకులికి ఆడి పినినారితనం కనపడదు. నేను సేతకానోణ్ణి అనుకుంటారు.

అదే పనోడికి, పనిచేయించుకునే వోడికీ




మానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయగానసభల ఆధ్వర్యంలో కళా సుబ్బారావు వేదిక (హైదరాబాద్) లో జరిగిన సభలో నరసింహాచార్య, సంధ్యలు రచించిన 'వ్యాసరంజని', 'కథాభారతం' గ్రంధాలను ఆవిష్కరిస్తున్న పద్మభూషణ్ డా॥ సి. నారాయణరెడ్డి. చిత్రంలో గ్రంధకర్తలు ఆచార్య ముదిగొండ శివప్రసాద్, పిరాట్ల వెంకటేశ్వర్లు, రఘుశ్రీ తదితరులు ఉన్నారు.

తేడా.

ఈ మేడే వుంది. రేప్పొద్దున్న ఇందులో లాడ్జింగ్ పెడతారట. అందరిచ్చిందానికంటే అర్ధో రూపాయో ఎక్కువిస్తాను, నన్నోరాత్తిరి కిందల తొంగోనియ్ - అను... నీ నిలువెత్తు దనం ఇచ్చినా నువ్వు కూల్దానిగున్నంత కాలం ఇందల అడుగెట్టనియ్యరు.

ఆడి సొత్తు ఆడు నీకందకండ దాయగలడు. నువ్వలా దాయలేవు. పనోడితో వొచ్చిన సావే అది.

అలా అసురుసురుమంటూనే చేసినా పోతి రాజులు చేసిన పని జయమయింది.

కంట్రాక్టర్ని తొండల్లోలి తోలి, మేస్త్రీలను వుబ్బేసీ బతిమాలీ, రాత్రీ పగలూ, దీపాలూ పెట్టి కూలీలను బెదిరించీ బుజ్జగించీ కోత్తావా సకు తెరుస్తారా తెరవరా అనుకున్న లాడ్జింగ్ సంకురాత్తి రెళ్లగానే తెరిపించేసేడు.

అలాగా యిలాగానా? వూరు వూరంతా మోత మోగిపోయింది.

మొజాయిక్ గచ్చులేటి, వార్నీసుపూత లేటి, ఎనామిల్ పెయింట్లేటి రంగు రంగుల గోడలేటి పాలరాతి బొమ్మలతో, కుండీల్లో పువ్వులతో, గోతీల్లో మొక్కలు, గాడ్రేజు పర్నీచరు, యూపోం పరుపులు, పోర్సిలిన్ తొట్టెలు, రంగురంగుల దీపాలు, డాబామీద తోటలు... ఓ యెలుగు ఎలిగించేసినారు కొంతకాలం.

తరువాత్తరవాత ఈదికొక లాడ్జింగు లెగిసి పోయింది. ఆమద్దె యజమానికూడా పోయేడు. పెత్తనం గుమాస్తా చేతా, యజమాని బామ్మరిది పాలా పడ్డది. అయినా ఇంగువ కట్టినగుడ్డ బిజి నేసు మరీ దల్లైపోలేదు.

దేవుడి తలంపు మళ్లీ జంట వేపు పరిగెత్తిం ది. గుమస్తాగాడి నీలుగుడుకి కారణం బిజినెసు ఇంకా కొంత బతికుండటమే. పాపం ఆ కుర్రో డు ఎయ్య గలిగిన కాడికి ఏషం బాగానే ఏసి నాడు. నల్ల పేంటేసి అంతకన్నా నల్లని బూట్లేసి నాడు. తెల్ల టెర్లీను కమీజు టకపు సేసి కమీజు సేతిమీంచి రిస్టువోచీ తగిలించినాడు. నున్నగ దువ్వెనతో దువ్వుండాల. ఏసం గీసం అన్నీ బాగానే వున్నాయి. కానీ బాగాలేందికూడా ఏదో ఒకటి ఉండుంటాది. రెండు కళ్లలో ఒకటి గుడ్డిదైనా గుమస్తాగాడు సూడగానే దాన్ని పట్టేసి నాడు.

దానికి తోడు ఆ బుల్లెమ్మది మరీ సత్తెకాలం వోటం. అంతాకలిపితే ఆ పిల్లకు పదారేళ్లుం డవ్. కట్టూ బొట్టూ, పెట్టుకున్న నగలూ- ఒకటీ యీ కాలంది కాదు.

అంత ముస్తాబులో ఎప్పుడూ లేదూ, కాని పెళ్లీదురోజుల్లో పెద్దమ్మీ, అంతకన్నా అప్పాయ మ్మ ఒడికట్టుకోకతో కాపరానికొచ్చినప్పుడూ అచ్చం యిలాగే వుండేవోరు.

పెద్దమ్మి ఇప్పుడే రాజ్యంలో వుందో తెలీదు. అప్పాయమ్మ ఈ లోకంలోనే లేదు.

చూపులకు కరవై ఆ యిద్దరి స్మృతితో దేవుడి గుండె ఇరువైపులనుంచీ ఇనుపహస్తాలతో అదు మబడుతున్నట్టు నలిగిపోయింది.

తమదేంపుట్టుకోగాని ఒక ఇంటినుంచి ఇం కొక ఇంటికి సుఖపడాలని వొచ్చే ఆడకూతుళ్లను ఆవగింజలో అరవంతైనా సుఖపెట్టలేరు. అప్ప య్యమ్మను తను కూడా చాలామందిలా ఎన్నెన్నో బాధలు పెట్టేడు.

చిన్నప్పుడల్లా తెలీక, గొప్పకోసం- ఆ అం టే తప్పు ఊ అంటే తప్పు, లెగిస్తే తప్పు, కూ కుంటే అంతకన్నా తప్పు. కొట్టేసేవాడు.

కొంచెం పెద్దయ్యాక సంసారం బరువు మొ

య్యిలేక, చాలినంత డబ్బు తేలేకా తెచ్చిం డబ్బుతో తాగేసి ఒకచుట్టాలొచ్చినా ఈదిలో తగువులు పడినా, సంకటాలొచ్చినా దానికీ ఏకాలో చెయ్యోనొచ్చినా ఒక మంచనక చెడ్డనక పండుగే అవనీ, పున్నవే కాని ఓపలేని మనిషి, పచ్చి పురటాలు! అనకండా చేతికేది దొరికితే దానితో బాదీవోడు.

ముసిల్ది, ముసిలోడూ అడ్డే లేకపోతే తను పెట్టిన బాధలకి ఎప్పుడో ప్రాణాలొగ్గేసును.

తరువాత్తరువాత తను మారేడు. ఎప్పుడు ఎలా అంటే చెప్పలేడు.

అమ్మా అయ్యా ఏడాత్తేడాతో ఒకళ్ల ఎంబడి ఒకళ్లు పోయేరు. ఆళ్లు పోకముందే తనకోసారి పెద్ద జబ్బుచేసింది. ఆ మరుసటేడే పెద్దమ్మి ఎందులోనోపడి చచ్చిపోయిందన్నారు దాని అత్తోరు. కిట్టనోళ్లు ఎవరితోనో లేచిపోయింద న్నారు. ఆ తరవాత అప్పాయమ్మకి పెద్ద ఖాయి లా చేసింది. ఇన్నీ నాలుగైదేళ్లలో జరిగినాయి.

ఈటన్నిటి తరవాత ఎప్పుడేనా కసురుకు న్నాడేవో కానీ ఎన్నడూ చేయి చేసుకోలేదు.

దానికి ముప్పైయైదేళ్లు దాటేక తను నల భయ్యోపడి తొక్కేక ఐదారేళ్లు ఏం సుఖపడ్డారో పడ్డారు. బ్రతికినంత కాలానికీ అదే సుఖం.

అదేనా ఎంత తీరీ తీరని కోరికలు.

చచ్చిపోయేముందూ – జబ్బుకీ తిరగేతకీ మధ్య వాళ్లోపాలి కలుసుకొన్నారు. అంతా అ య్యేక అప్పాయమ్మ అంది.

"ఒక్కమనుసు తీరిపోతే నానింక సచ్చిపో యినా తకరారు నేదురా" అంది స్వగతంలా. గుడిసెలో తెర కవతల గుడ్డిదీపం వెలుగుతోం ది. అసలే ఆ దీపం గుడ్డిది. అప్పాయమ్మ అవ సరానికై దాన్ని మరీ తగ్గించేసింది. అందుచేత దేవుడికి ఆమె ముఖం కనబడలేదు. కళ్లు మా త్రం తళతళ మెరుస్తున్నాయి.

"ఏటే?" అంటూ దేవుడు కదులాడేసరికి కాళ్లకాడి అంట్లగిన్నెలు దడదడ లాడేయి.

అప్పాయ్యమ్మకి అసలా టైములో చప్పు ళ్లంటే చచ్చినంత బెంబేలు. చప్పున లేచి కూ ర్చొని చింకితెరకున్న ఒక చింకిలోంచి అవతల పక్కకి చూసింది. అదురుష్టం బాగుండి అవతల పిల్లలెవ్వరూ లేవలేదు.

"రేపు సెపతానురా" అంటూ లేచిపోయింది.

జుట్టురేగినా పెట్టిన మెట్టకొప్పు వీడిపో లేదు. చెమటకు తడిసినా నుదుటిమీది కుంకం బొట్టు చెదిరిపోలేదు. మొహం తుడుచుకున్నప్పు డు పెట్టుకున్న కాటిక మాత్రం చెదిరిపోయింది.

గెడ్డంతో పైట కరచిపట్టి రైక తొడగబోతూం టే దేవుడు ఎడం చెయ్యట్టుక గుంజేడు. అమ్మ అంటూ చతికిలపడింది అప్పాయ్యమ్మ. ఒప్పు కోలేదుగానీ ఆమెకు ఏ నడుమో చాలా నొచ్చే వుంటుంది.

మరికొంతసేపు మళ్లామళ్లా బ్రతిమలాడగా "బయటకుపద సెపతాను" అంటూ చప్పున ఒళ్లోంచి లేచిపోయింది.

ఎన్నెల ఈనాడంత బాగాలేదానాడు. ఎటు జూసినా నిద్రమత్తులో వుంది లోకం.

గుడిసెలో దీపం పెద్దదిచేసి అవసరానికి కట్టిన తెరలూ గిరలూ తీసేసి దేవుడికి బయటా, తనకు లోపలా పక్కవేసింది. పిల్లలకు కప్పిన చింకిగుడ్డలే చిరుగులు సరిచేసి కప్పింది. వచ్చి గుమ్మం దగ్గిర వత్తిగిలి కూచుంది.

వాళ్లు కాపరమంటూ ఆరంభించి ఇరవై సంవత్సరాలు గడిచేయి. అమ్మా అయ్యా ఒకళ్ల తరవాత ఒకళ్లు పోయేరు. అయ్య పక్కేసుకు

పడుకునే ముంజూరు చీడీ అప్పుడు కాళీ అయింది. ఒక మంచానికి సరీగా సరిపోతుంది ఆ చీడీ. కానీ అయ్య మంచం అయ్యతోనే పోయింది. దేవుడు నేలమీదే పడుకుంటాడు.

అయినా గోనిగుడ్డమీద, విశాలంగా, ఒక్కడే కాళ్లు కొసంటా చాపుకొని, చింకిచీర ముక్కైనా పంపకాలు లేకుండా కప్పుకొని పడుకుంటే తల దగ్గర గుమ్మానికి చేరబడి అప్పాయమ్మ కబుర్లు చెపుతూవుంటే చల్లగా మెల్లగా తెరలు తెరలుగా నిద్దర దిగివచ్చి కళ్లు మూస్తూవుంటే మనిషికిం కేం కావాలి అనిపిస్తుంది దేవుడికి. కాని ఆ మహాసుఖమైన రోజు లభించదా దేవుడికి.

అప్పాయ్యమ్మ నల్లులకోసం వీపు తడుము కొంటుంటే "ఇప్పుడు సెప్పు" అన్నాడు దేవుడు ఆమెకేసి ఒత్తిగిలి తిరుగుతూ.

కొంచెం సేపు నల్లుల్ని వెతుక్కుంటూ నసిగి కొంతసేపు "ఆ తరవాతరా" అంటూ మరిపించి మరికొంత సేపు సిగ్గులుపోయేక అన్నది-

"ఒక రాత్రల్లా ఇడవకుండా ఒకే పక్కమీద నీతో పడుకోవాలని వుందరా?" అన్నది జాలిగా.

మొదటి సగం స్పష్టంగా వినడంవల్లే రెండో సగం బోధపడింది దేవుడికి. ఇది ఇటు జరుగు తుండగా మనిషిలో చైతన్యం తలనుంచి పాదా లకూ, పాదాల నుంచి తలకూ పరుగులు తీసి నట్టయ్యింది. ఆ తరవాత దేవుడికంటే ముందు ఎన్నో బొమ్మలు స్పష్టాస్పష్టంగా పరుగులెత్తేయి.

అప్పాయ్యమ్మ కాపురానికి వచ్చింది మొద లు నేటిదాకా వాళ్లు ఒంటిగది గుడిసెల్లోనే అద్దె లకున్నారు. మూడురాత్తుళ్లూ ఆ కొత్త రోజుల్లో నూ తప్ప ఏకాంతం ఎక్కడుంటుందో ఎరగరు.

ఆదిలో అప్పచెల్లెళ్లూ అన్నదమ్ములతో పది మంది. ఆ తరవాత వాళ్ల పిల్లలూ, తమ పిల్లలే పదిమంది వున్నారు.

అందులోనే... అలాంటి చిన్నకొంపల్లోనే మూడేసి జోడీలు, నాల్గేసి జోడీలు వంతులేసుక సర్దుకొన్న రోజులున్నాయి. పురుళ్లతో సంకటా లతో పిల్లా జల్లా కుమ్ములాటల్లో మనుష్యుల మీద మనుష్యులు, మంచం కిందా మీదా పక్క లేసుకొన్న రోజులున్నాయి.

ముందూ వెనకా భయంకరమైన అంటువ్యా ధులతో, పైనా అడుగున నీళ్లూ బురదా ఓడు తుండగా ముడుచుకొనీ, కూచొనీ, వడవడ వడుకుతూ వెలిపిరికి తడుస్తూ మార్చగుడ్డలే కుండా గడిపిన రాత్రులూ, పగళ్లూ వున్నాయి.

ఒంటిమీద గుడ్డకానకుండా సగం నిద్రమ త్తులో మళ్లా నిద్రలేచి జాగరణాలు చేసిచేసి దీపాలు గుప్‌చుప్‌గా ఆర్పేసి, తప్పనప్పుడు బాగా తగ్గించేసి చీకటి తెరలూ గోనె పరదాలు, తడకలూ, మంచాలు చాటున భయం భయం గా బితుకు బితుగ్గా ఎవరో చెయ్యరానివారితో ఏదో చెయ్యరాని పని చేస్తున్నట్టు -అసహ్యాలు దిగమింగుకొని చల్లారీ చల్లారని నరాలతీపులతో - కుట్టే నల్లుల్నీ, ముసిరే దోమల్నీ, జమ్మమనే యీగల్నీ నలిపి కొట్టి తోలుకుంటూ - పిల్లల రొచ్చుల్లో, పెద్దల రోతల్లో, చుట్టూరా కంపుతో ఇంపుగా ఇంతకాలం జీవనవ్యాపారం సాగిస్తూ వచ్చేరు వాళ్లు.

దేవుడు ఎప్పుడూ గమనించలేదు. అయితే అప్పాయమ్మకూ మనసులున్నా యన్నమాట!

కడుతూ కడుతూవున్న ఇళ్లముందు చూస్తూ నిలుచుండిపోయేది అప్పాయమ్మ. పెద్ద పెద్ద ఇళ్లను ఎంతెంత పెద్ద ఇళ్లో అన్నట్టు చూసేది. ఒకసారి ఒక పెద్దింటివారి భవంతికి సున్నాలు వెయ్యటానికి వెళ్లి పది పదిహేను రోజులు అదే పనిగా దానిని వర్ణించింది. అందులో తనలెక్క

కందని గదుల్నీ, ఆ గదుల్లోవుండే విలువైన అలంకారాల్నీ, అతిమెత్తని పట్టుపరుపుల్నీ, సుతి మెత్తని సోఫాసెట్లనూ వాటి పరిశుభ్రతనీ, వాటి నన్నింటిని అనుకూలంగా వాడుకోగల నాజూకైన మనుషుల్నీ, మళ్లా ఎన్నోసార్లు వర్ణించింది.

ఇంకొకసారి ఓ పెద్ద ఇంటిని గురించి చెప్పి అందులో ఆడమనిషికి ఒక పెనిమిటీ, ఇద్దరు పిల్లలూ తప్ప ఇంకెవ్వరూ లేరన్నది.

తలుపులకు తాళాలువేసుండే ఇళ్లు, మనుషులు వుండకుండా పాడుపెడుతున్న భవనాలు గురించి ఆమె మాటాడినట్టులేదు. ఏనాటికైనా రెండు గదుల కమ్మనిల్లు కట్టుకోవాలనే వుద్దేశం చాలా పెద్దకోరిక అని తెలుసుకొని ఇప్పుడు వదిలేసుకున్నట్టుంది.

ఇప్పుడీమెకు వున్న కోరికల్లా ఇదన్నమాట.

జాలిగా చాలా సానుభూతితో ఆమె కోర్కెను తీర్చే ఉపాయం కోసం అన్వేషించాడు దేవుడు. కానీ ఎంత వెతికినా దేవుడికి ఆనాడు ఏ ఉపాయమూ కనిపించలేదు. ఎప్పుడో ఒకప్పుడు ఆ మాత్రం అవకాశం దొరక్కపోతుందా అనుకునేవాడు కొంతకాలం, ఇంతలో ఒకనాడు అప్పాయమ్మ హరీ మనేసింది అన్ని కోర్కెలకూ అతీతంగా.

దేవుడు కళ్లు చెమ్మగిల్లకపోయినా ఒక దీర్ఘ నిశ్వాసం విడిచేడు అప్పాయమ్మ జ్ఞాపకానికి. పేదతనమంత ఘోరమైనది యీ ప్రపంచంలో యింకేదీలేదు అనుకున్నాడు. అప్పాయమ్మను తలంచుకొంటూ, పేదతనమంత క్రూరమైనది ఇంకేముంది? అనుకున్నాడు ఆ జంట తలపున పడగా.

ఆ సరికి నడుస్తున్న దేవుడు మెయిన్ రోడ్డున పడ్డాడు.

మార్కెట్ రోడ్డుకు ఇరువంకలా భవనాలు విందులు కుడిచి విశ్రమిస్తున్న భూతాల పంక్తుల్లా వున్నాయి. ఆ టైముకి వెన్నెల పిండారపోసినట్లుంది. నిర్మలమైన చంద్రుడు వెలిగి వెలిగి పడిపోతున్నాడు.


రోజూలాగే నగరం మూడు సినిమాహాళ్ల కూడలిలో పచారీ ఫలహారశాలలు మూగుతున్నాయి. వాటి పెట్రోమాక్సులైట్ల కాంతిలో వెన్నెలలూ, విద్యుద్దీపాల కాంతులూ వెలతెలపోతున్నాయి. వాటిమధ్య అటూ ఇటూ ఎడంగా మనుషులు నీడల్లా కదులుతున్నారు. ఈసురోమంటూ వచ్చిన రిక్షాలు ఇటూ అటూ కదిలి క్యూలో సర్దుకుంటున్నాయి.

చూసిచూసి ఇంక ఆశలేదు, కాకలేదు అనుకొన్నాక నూకరాజు దక్షిణ దిశగా బయలుదేరేడు. బయలుదేరేముందు అతని మనసులో ఏమున్నా బయలుదేరేక అతడిలో భూమీ భూలోకం పట్టనంత కసి పోగులు పడుతున్నది.

అతడికి ఇలాంటి అనుభవాలు ఇంతకుముందు రెండున్నాయి.

ఒకసారి నెహ్రూగారి పుట్టింరోజు పండుక్కి ఆటలు వగైరా పోటీలు జరిగేయి. అప్పటికి అతడు రెండవఫారం చదువుతుండేవాడు. వాళ్ల డ్రాయింగు మాస్టరు మంచి చొరవగల మనిషి. నూకరాజుని, ఇంకో ఇద్దర్నీ డ్రాయింగు పోటీకి పట్టుకపోయేడు. అక్కడకు వచ్చిన వారిలో ఎక్కువమంది పిల్లలు పెద్ద పెద్ద ఆఫీసర్ల పిల్లలు, చాలామంది డబ్బున్నవాళ్ల పిల్లలు. నూకరాజుకి డ్రాయింగులో ఫస్టుప్రైజు వచ్చింది.

సభా ప్రారంభానికి ముందు ప్రైజులు వచ్చిన వాళ్లందర్నీ ముందువరసలో నిలబెట్టేరు. టెరిలిన్ జుబ్బాల మధ్య నైలాన్ సాక్సు పంక్తిలో పచ్చగా మీగడ తరకల్లా నున్నగా ఉండే రబ్బరు




బొమ్మలమధ్య నల్లగా మాసిన కాకీనిక్కర్లో రంగు వెలిసి తెగ మాసిన చారల కమీజులో తనకళ్లకే తను దిష్టిబొమ్మలా కనిపిస్తున్నాడు. పంక్తిలోంచి బయటకు రాబోతే డ్రాయింగు మాస్టరు పడ నివ్వలేదు.

బహుమతులు అందుకునే వారిలో కొందరి తో ఫొటోల్లో దిగుతున్నాడు. బహుమతి ఇవ్వడా నికి ముందూ వెనకా ప్రతివారికీ షేక్‌హాండ్ ఇస్తున్నాడు.

తనపేరు పిలిచేరు. తను వెళ్లేలోగా పక్కవా ళ్లేదో అంటే వాళ్లతో మాట్లాడుతున్నాడు. చేతికం దిన బహుమతి పుచ్చుకొని చిరునవ్వు మొహాన పులుముకొని తనవంక తిరిగేడు. అకస్మాత్తుగా అతనిమొహం ఏదోలా అయిపోయింది.

తనేదో తప్పు చేసినట్టనిపించినగా షేక్‌హాం డుకై ముందుకు చాచినచేయి వెనక్కు తీసుకోబో యేడు నూకరాజు. ఛా జంకడం దేనికని ముం దుకే చాచేడు. అతని తత్తరపాటుని సానుభూతి తో అర్థం చేసుకుంటున్నవాడిలా ఫోజు పెట్టేడు అధ్యక్షుడు. నమస్కారం నేర్పిస్తున్న వాడిలా నమస్కారం పెట్టి తనుచేసిన నమస్కారాన్ని చిరునవ్వుతో అందుకొంటూ ఆ తరువాతి ప్రైజు కోసం చెయ్యి చాచేసేడు ఆ పెద్దమనిషి.

ఇంకొకసారి ఒక స్నేహితుని ఇంటకూడా ఇలాంటిదే జరిగిపోయింది.

ఆ రోజుల్లో తమ ఫుట్బాల్ టీమ్‌కి తాను గోలీ, కేప్టన్ ఒక బ్రాహ్మర్లబ్బాయ్. ఆవేళ ఆట ఐపోయాక మాట్లాడుకొంటూ వాళ్లింటికేసి నడి చేరు. వీధిగుమ్మం దగ్గర నిలబడి అతడేదో చెప్పుకపోతున్నాడు. తనకు విపరీతమైన దాహ మౌతున్నది. పక్కనేవున్న వాళ్ల చిన్న తమ్ముణ్ణి పిలిచి నీళ్లు తెమ్మన్నాడు.

నిమిషం తరవాత లోన వాళ్లమ్మగారి గొం తు వినిపించింది. "నీళ్లెవరికిరా" అని. గోలీ నూకరాజుకని తెలుసుకొన్నాక "ఆ గ్లాసక్కడపెట్టి చెంబుతో తగలడు" అంటోంది గట్టిగానే.

స్నేహితుడు ఏదో చెప్పుతునేవున్నాడు. మళ్లా కలుస్తా అంటూ తను కదలి పోయేడు. నీళ్లు నీళ్లంటూ అరచే అరపులు అంత దూరం దాకా వినపడుతున్నా తను తిరిగిచూడలేదు.

మరీ చిన్న వయసులో జరిగిన మొదటి సంఘటన అంతగా అతణ్ని గాయపరచలేదు. వయసువచ్చేకజరిగినా రెండవదాన్నతడు క్షమించగలిగేడు. దీనిని మాత్రం అతడు ఎంత ప్రయత్నించినా హరాయించుకోలేకపోతున్నాడు.

నూకరాజు పుట్టింది పూరిగుడిసెలలోనే. కానీ అతడికి పెంకుటిళ్ల వాళ్లూ భవనాల మనుష్యులతో స్నేహాలూ, పరిచయాలూ వున్నాయి. చదువు సగంలో ఆగినా ఈ యేడో వచ్చే యేడో మెట్రిక్ పరీక్షకు కూర్చోబోతున్నాడు. అతని స్నేహితులు, క్లబ్బు మెంబర్లూ భజన పార్టీలవారే కాక కాబోయే రౌడీలూ, కాగల లోకల్ పొలిటీషియన్లూ, హోటల్ ప్రొప్రైటర్లూ, సినీమా యజమానుల కొడుకులూ వున్నారు. అతడికొక ఫ్యాక్టరీలో చిన్నదే ఐనా మంచి ఉద్యోగం వుంది.

అతడికి ఆడవాళ్లంటే అమితమైన గౌరవముంది. దేశమాత పేరు చెబితే అతడి ఒళ్లు పులకరిస్తుంది. గాంధీ, నెహ్రూలంటే అతడికి దేవుళ్లు. జవహర్ లాల్ నెహ్రూ, జాన్ కెనెడీ, నికటా కృచ్చేవ్ ఆరుచేతులూ మూడు జతలుగా కలసి కరచాలనం చేయడం అతడు ఎన్నడూ మరువలేని దృశ్యం.

నూకరాజుకి సంగీతమంటే చాలాపిచ్చి. అతడి పోకెట్ మనీలో మూడొంతులు సినిమాలకే ఖర్చవుతుంది.

నూకరాజు తాలూకు యీరకం స్వభావం ఇరుగుపొరుగులకు ఎంత ముచ్చట కొలిపేదో, అతడి తల్లికి అంత భయం కలిగించేది. అతడి తండ్రి ఆ వయసుకి పక్కా తాగుబోతు. అతడికి ఏభయ్యేళ్లు నిండకముందే నూరేళ్లూ చెల్లిపోడానికి అదో కొంత కారణం. అతడి అన్నలిద్దరూ తండ్రంత మనుషులుకారు. కానీ అంతో యింతో తాగి హరాయించుకోగలరు. నూకరాజుకు అటుకేసే మనసు పోకపోవడం ఆ తల్లికి ఏదోలా అనిపించేది.

ఇంతలో పాకిస్తాన్ దాడివచ్చింది. నూకరాజు పిచ్చెత్తినవాడిలా తయారయి శ్రమదానం, రక్తదానం అంటూ చివరకు ప్రాణదానానికి సిద్ధపడ్డాడు.

తల్లి తుళ్లిపడి కళ్లుతుడుచుకొని, ఒట్లూ పత్యాలూచేసి ఉరిపోసుకుంటానని బెదిరించింది. చివరకు హోమ్‌గార్డుల్లో చేరడానికి ఒప్పుకుంది. ఎందుకేనా మంచిదని మూడో మేనమామకు కబురుపెట్టి అతడికూతురు ముత్యాలమ్మనిచ్చి పెళ్లి చేయించింది.

పిల్ల పల్లెటూరిదని గునిసినా పిల్లను చూసేక అంతకన్నా ఆమె పెద్దకళ్లను చూసేక మరి మాటాడలేదు నూకరాజు. పెళ్లైన ఆరేళ్లకు అమ్మడు పెద్ద మనిషయ్యింది. తరవాత కొన్నాళ్లు ఒళ్లు ఆరాలన్నారు.

ఈ లోగా పాకిస్తాన్ బెడద చల్లారింది. హోమ్‌గార్డుల్లో చేరాక దేశభక్తిని గూర్చిన అతని అభిప్రాయాలు మారేయి. ఇప్పుడు డ్యూటీకి వెళ్లడం, తిరిగి రావడం, వార, పక్ష, మాసపత్రికలు చదువుకోవడం. క్లబ్బుకు వెళ్లడం కూడా మానుకొన్నాడు. రాత్రుళ్లు ట్యుటోరియల్ కాలేజీలో చదవాలనే ప్లాను వెసులు బాటుకాక ప్లాను రూపంలోనే వుండిపోయింది.

మూడు నెల్లక్రితం కార్యమయింది. ఆనాటి రాత్రినుంచీ – ఆ మాటకొస్తే అంతకు ముందునుంచే – ఎన్నో రాత్రింబగళ్లు అతడి ఆలోచనలన్నీ ఒకే ఒక సుఖంకోసం కలలుగన్నవి. అప్ప

రా హోటల్లో ఆరో అంతస్తుగదికాదు... అంతంత మాత్రమైనా శుభ్రమైన లాడ్జింగ్ హౌస్‌లో - మారుమూల గదైనా ఫరవాలేదు - అమ్మడుతో ఒక్కరాత్రి:

దానికోసం మూడునెల్లుగా ముష్టి ముష్టి కోరికలు కూడా ఎన్నెన్నో చంపుకొని డబ్బు మూటకట్టేడు. మూడునాళ్లుగా అమ్మడుతో శతపోరి దాని ముదల సంపాదించేడు. చెప్పిన అబద్ధం చెప్పకుండా ఒకరాత్రి వాళ్లు గైరుహాజరుకు కళ్లు మూసుకునేటట్టు పెద్దలను గికురించగల్గేడు. ఇంత చేయగా చివరకు జరిగింది ఇది.

ఊరుచివర ఊడల మర్రినీడలో మునిసిపల్ ఆసుపత్రి గేటు దగ్గరికి వచ్చేక నూకరాజుకు తెలివివచ్చింది. తుళ్లిపడి వెనక్కి చూస్తే అమ్మడు వెంటేవుంది. అలాంటి వేళప్పుడు ఆడామగా జంట కనిపిస్తే ఏ రిక్షావాలా అయినా గంట మోగిస్తాడు. అలా మోయించాడని మొదట కోపం వచ్చినా అతడి తప్పేముందని, అందులోనే ఎక్కి కూర్చున్నాడు నూకరాజు.

అమ్మడి స్పర్శతో పూర్తిగా ఈ లోకంలోకి వచ్చిన నూకరాజు-

"వెంకటేశ్వర టాకీస్‌కి పోనియ్" అన్నాడు వెనక్కు చేరబడుతూ.

వెంకటేశ్వర టాకీసేకాదు కనకదుర్గా పేలస్ కూడా హౌస్‌ఫుల్.

క్షణకాలం నూకరాజు కోపానికి అవధులు లేకపోయేయి. కానీ ఎవరిమీద? "ఆకలేస్తున్నదే?" అన్నాడు అమ్మడితో.

అతని మాటకోసమే ఒళ్లంతా చెవులు చేసుకువున్నట్టూ అతడి చూపుకోసమే చెవులంతా కళ్లుచేసుకొన్నట్టూ-

"ఊహూ-" అని "నువుతింటే తిను" అంది బతిమాలుతున్నట్టు.

ఆ పిల్ల కళ్లల్లో జాలి, ఆమె మాటల్లో కళ్లల్లో ఆతృతా నూకరాజు గుండెలు తోడేసెయ్.

"పద" అంటూ పెట్రోమాక్సు లైటుతో దేదీప్యమానంగా వెలిగిపోతున్న "ఓపెనెయిర్" హోటల్లోకి దారి తీసేడు.

ఉడిపి శ్రీ కృష్ణ విలాస్... వీలైతే ఎయిర్ కండిషన్డు రూమ్‌లో దంపతులు ఏకాంతంగా కూర్చుని చేయదలచిన భోజనమది. కనకదుర్గా టీ షాపులో కుళ్లుకాలవ పక్కన ఎగుడుదిగుడు బెంచీ ఏకైక ఆసనంగా నీటికి తడిసి ఎండకు ఎండి బీటలువారి నల్లబడి మొదట ఆట రష్ తర్వాత బురదబురదగా ఉన్న టేబిల్ మీద అంచులు ఎరిగి సొట్టలుదేరిన ప్లేట్లలో ఫలహారంగా మారింది.

అల్లంత దూరాన మూడుచాయ్ ఆరుచేయించుకు తాగుతున్న రిఖామీసరుకు ఎందుకో పగలబడి నవ్వుతున్నారు. ఏదో విధంగా వాళ్లతో తగవువేసుకుని ఒకరిద్దర్నన్నా చావదన్నగలిగితే మనసు తేలిక కాదా అనిపిస్తోంది నూకరాజుకు.

బిల్లుచెల్లించి బయటకు వచ్చేక కావాలని వాళ్లముందునుంచి నడిచేడు నూకరాజు. ఒకళ్లిద్దరు అమ్మడివంక వెకిలిచూపులు చూసేరు. "రానీ నా... ఒకళ్లనో ఇద్దర్నో ఇవాళ సఫా" అనుకుంటూ ముందుకుసాగేడు. వాళ్లెందుచేతో ఆ జంట వెంట పడలేదు.

వెన్నెల పిండారపోసినట్లున్నది. రోడ్డుకు రెండు ప్రక్కలా ఇళ్లు నిద్రపోతున్నాయి. రోడ్డున పడ్డ నూకరాజు వెంట అమ్మడు నీడలా నడుస్తోంది.

ఒకచోట అరుగుమీద మనుషులు మందల్లా పడుకొన్నారు. ఇంకొకచోట పేవ్‌మెంట్ మీద

బారులుతీరి పడుకున్నారు. ఎదురుగా మేడమీద లైటు ఇంకా వెలుగుతోంది. తూము గట్టుమీద ముష్టిదీ ముష్టివాడూ ఏం మాటాడు కొంటున్నారో మాటలాపేసేరు.

"వాళ్లకు ఇల్లంటూ ఉండదు ఎలా ఒదుకు తారో" అనుకున్నాడు నూకరాజు

"అలానే కుక్కల్లా"

నూకరాజు తుళ్లిపడ్డాడు మనసులో.

వేలకువేలు జనం బతుకుతున్నారు ఆ నగరంలో – చెట్లకింద సంసారాలు, గట్టమీద వంటలూ వడ్డనలూ వానొస్తే వరదొస్తే కనపడ్డ అరుగులు ఎక్కుతారు. కరకర ఎముకలు కొరికే చలిలో, జరజర వర్షంలా కురిసే మంచులో, భగభగమండి మసిచేసే ఎండలో, నీడంటూలేని బ్రతుకులు. వెళ్లు వెళ్లండి!.. లే...లే... ఇక్కడ కాదు అంటూ కుక్కల్ని తరిమినట్టు తరుముతారు. బురదలో, రొచ్చులో దీపాల్లేని బ్రతుకులు. దుప్పట్ల ముసుగులూ పక్కవాళ రెప్పల బరువులూ తప్ప మరుగులేని చీకటి కాపరాలు.

జాలి కలగడానికి బదులు కోపం వస్తున్నది నూకరాజుకు, ఏదో సినీమాలో ఎక్కడో ఎవరో జనం రోతకి అన్యాయానికి హింసకు విరగబడి తిరగబడ్డం చూసేడు. ఈ జనం మాత్రం ఎన్నాళ్లైనా ఇంతే. పందులకు బురద రోతకాదు. అనుకున్నాడు మనసులో.

రయ్‌మంటూ ఒక లారీ దూసుకుపోయింది. ఒక షోకైనకారు స్లోగా మలుపు తిరుగుతోంది. అందులో తెల్లచీరలో అతి తెల్లటి ఆడపిల్ల కెంపురంగు రవిక వేసుకొని చేతలు ఒడిలో వుంచుక కూర్చుంది. నల్లటి ఆమె తలకట్టులో తెల్లటి మల్లెలు. నిశ్చయంగా లాడ్జింగ్‌నుంచో, లాడ్జింగ్‌కో అయ్యుండాలి.

దూరాన మూడు సినీమా హాళ్ల మొగలో మూడుహాళ్లూ పెద్ద రాక్షసి పొయ్యి తాలూకు మూడు పొక్కిళ్లలావున్నాయి. నూకరాజు వాటిని సమీపించే వేళకు చంద్రుడు నడినెత్తిన నిలచి వెన్నెలలు కురిపిస్తున్నాడు.


నూకరాజుకు వూరు సొంతకాకపోయినా హాళ్లు కొత్తవికావు. ఆ మూడు హాళ్లలోనూ జనం ఎప్పుడూ కిక్కిరిసి వుంటారు. వాళ్లు వేసుకున్న మురికి గుడ్డలు వాళ్లకు చట్టవు. వాళ్ల కారుతున్న చెమటలు వారికి ఏమాత్రం తెలియవు. వాళ్లను కుడుతున్న నల్లులవల్ల బాధ వాళ్లెరగనే ఎరుగరు. వాళ్లు పీల్చేగాలి దుర్గంధాన్ని వాళ్లు గుర్తించలేరు.

ఎదురుగా తెరమీద పెద్దమేడలు. వాళ్లు చూపే బొమ్మల్లాగే నిజమైనవి కావా మేడలు. అందులో అందాల కన్యలు మేకప్పులు విప్పితే వాళ్ల పెళ్లాలకు అమ్మమ్మలూ నాయినమ్మలూ. వాళ్లు పాడే మధురమైన పాటలు వాళ్లు పాడలేదని తెలిసీ వాళ్లే పాడినట్టు భ్రమ. జరగని కథలు జరిగినట్టు నమ్మడం. లేనిపోని మమతలు ఉన్నట్టూ కన్నట్టూ నటన.

తెరమీద చూపిస్తున్నదే మాయ. ఆ మాయను కూడా మాయగా చూపిస్తారు మాయవెధవలు.

జనానికి నిజమైన అనుభవాలు అందవు. అందాలనే కోరికలు వూహలలో కదలినా ప్రమాదం.

అందుచేత పెద్దవాళ్లు పిల్లల్ని వుత్తుత్త కబుర్లతో మభ్యపెట్టినట్టు, ప్రజల్ని ప్రభువులు మాయ వాగ్దానాలతో మోసగిస్తున్నట్టు కొందరు మాయగాళ్లు జనంగాళ్లను మాయ అనుభవాలతో మోసగిస్తున్నారు. జనం మోసపోడానికి సిద్ధంగా వున్నారు. అందుకు ముడుపులు కూడా చెల్లి




స్తున్నారు. ఆ ముడుపులు బ్లాక్‌రేట్లలో చెల్లించ డానికి కూడా వారు సిద్ధం. మోసగిస్తున్నారంటే వాళ్లది తప్పుకాదేమో.

జనాలకు కలేజాలు లేవు. ఉంటే వుత్తుత్త మొగుడూ పెళ్లాలు వుత్తుత్త శోభనపు గదుల్లో బొత్తిగా వుత్త దొంగచూపులు చూస్తున్నారని తెలిసీ చొంగలు కార్చుకుంటూ ఈలలు వెయ్యరు.

నూకరాజు కోపం ఈ విధంగా సినీమా చూసే వారిమీద, సినీమా తీసే వారి మీద, దానిని తీయించే వారిమీద అద్దానిని చూపించే వారిమీద అంచెలు అంచెలుగా పెరుగుతున్న సమయంలోనే అతడు సరిగ్గా సినీమా మొగ సెంటర్లోకి వచ్చేడు.

"ఏం బుల్లే ఏ వూరు?" అన్నాడు దేవుడు.

నూకరాజు చహరా చూస్తే బుల్లే కలుపుగోలుగా కనిపించింది దేవుడికి.

అమ్మడు దేవుణ్ణి గుర్తించలేకపోయింది.

"ఎవరూ?" అన్నది మెరిసే కళ్లతో

"మీదే - మీదేవూరు?"

నూకరాజువంక చూడబోయి మానుకున్నాడు దేవుడు.

"మాదా అనకాపల్లి" అని "మీరెవరూ!" అంది అనుమానంగా.

అప్పటికి నూకరాజు ఇటుతిరిగేడు. ఈ లోకంలోకి వచ్చినా వెంటనే దేవుడిని పోల్చుకోలేక పోయాడు.

"మీరల్లా లాడ్జింగ్‌కి రాలేదా? నాకు ఆ లాడ్జింగ్‌లోనే పని."

అని తనకేసి చూస్తున్న నూకరాజుతో.

"పాపం నీకు రూము దొరకలేదా?" అనబోయి నీకా బొట్టె ఏవవుద్ది" అన్నాడు అలవాటుగా.

అంతే... నూకరాజుకి ఆ ప్రశ్నలో అమాయకపు ఆప్యాయతకు బదులు అనుమానపు అన్వేషణ కనిపించింది. దాని వెనక ఒంటికంటి

గుమాస్తా గొంతుతోకాక కంటితో అడిగిన ప్రశ్న కోటి గొంతులలో ప్రతిధ్వనించినట్టయింది.

"ఏం బుల్లే..." వాక్యం పూర్తికాకముందే ఠాప్‌మంది దేవుడి దవడ.

"లంజాకొడకా! నా ఆడదానితో మాట్లాడ వలసిన అవసరం నీకేందిరా–" అంటూ ఆ స్లోగన్ ఇచ్చిన వూతంలో వుద్రేకం పెంచుకొని.

టప్ టప్ దబ్ దబ్ మంటూ దేవుణ్ణి ఎడా పెడా మోదుతూ ఎక్కడ తగుల్తుందో చూడకుండా బూటుకాలితో ఒక్క తాపు తన్నేడు. అల్లంత దూరాన పడ్డ మనిషిమీద అమాంతం వురికేడు. కమీజుపట్టి ఎత్తుతూ–

"లంజాకొడకా ఎవరనుకున్నావు–ఎవరనుకున్నావురా నీ మనసులో..." రొప్పడం ఆరంభించేడు.

క్షణకాలం దిమ్మెరపోయిన షాపులవాళ్లూ, రిక్షాజనం మైకంవీడి పరిగెత్తడం ఆరంభించేరు.

ఆ పిల్ల చిన్న బొంగురు గొంతుకతో "ఓలమ్మో ఓలమ్మో సంపేస్తాడు. మా బావ సంపేస్తాడు. ముసిలోడు సచ్చిపోతాడు" అంటూ గజగజ వణికిపోతూ ఏడవసాగింది.

> కొంతమంది తాము ఖాళీగా ఉన్నాం కదా అని ఎవరికో ఒకరికి ఫోన్‌చేసి బాతాఖానీ వేస్తుంటారు. (సెల్ టు సెల్ ఫ్రీ పుణ్యమా అని ఇది మరికాస్త ఎక్కువయింది). ఫోన్ చేసే ముందు ఒక్క నిమిషం ఆలోచించండి... అవతలివైపు వారు ఏదో ముఖ్యమైన పనిలో ఉండవచ్చు, ఆ విషయం మీతో సూటిగా చెప్పలేకపోవచ్చు. అందుచేత ఫోన్ బాతాఖానీని వీలైనంతవరకూ తగ్గించండి. ఇది మీ చెవులకు కూడా మేలు చేస్తుంది.

ఈలోగా చుట్టూమూగిన జనం ముసలి దేవుణ్ణి పడుచు నూకరాజు చేతుల్నుండి తప్పించి అతని బారినుంచి రక్షించి అతడికి దూరం చేసేరు.

నూకరాజు నున్నటి క్రాఫింగ్ చెరిగిపోగా, కమీజు చిరిగిపోగా, రిస్టువాచీ గొలుసు జారిపోగా వాటిని సరిచేసుకుంటూ అరుస్తున్నాడు.

"లంజాకొడకా నీ నెత్తురు తాగుతా. నీ ప్రాణం తీస్తా. ఆడది రోడ్డుమీద కనిపించినంత మాత్రాన లంజై పోద్దిరా! అది నీ లాడ్జికొచ్చినంత మాత్రాన లంజే! గొప్పోడు లంజన్దెస్తే సంసారా? సంసారి మొగుడుతో వొచ్చినా లంజా! నీ లంజల్లాడ్జీ... నిన్నూ నీ గుడ్డికంటి గుమస్తానీ నీ లంజల్లాడ్జీ ప్రొప్రైటర్నీ ఒక్కదెబ్బతో సఫాచేస్తాను. ఒక్క గుద్దుకు సరి.

నూకరాజు చుట్టూ మూగిన జనం ఏ కారణం వల్ల అనుకున్నారో నూకరాజుది తప్పుకాదనుకొని వుండాలి. రావాకులా అల్లల్లాడుతూ వచ్చి, అల్లంత దూరంనుండే "బావా! రా ఎల్లిపోదాం. నామాటిను. ఆ ముసలాడితో ఏటి? రా ఎల్లిపోదాం" అంటూ బ్రతిమాలే అమ్మణ్ణి చూసేక వాళ్ల అనుమానాలు పూర్తిగా పోయివుండాలి.

దేవుణ్ణెరిగిన మనిషి అక్కడ ఒక్కడూ లేకపోవడం, ఒక్కమాటకూ దేవుడు నోరువిప్పి బదులు చెప్పకపోవడం, దేవుడిదే తప్పై వుంటుందనే ఊహకు బలమిచ్చి వుండాలి.

"పోనీ అదేపోయెను యెల్లవయ్యా! ముసిలోణ్ణి ఇప్పటికే సగం సంపేసినావు. ఇంక నీ దార్ని నువ్వెళ్లు" అన్నాడో నడికాలం మనిషి.

"ఆడా ముసిలోడు! ఆడు ముసిలాడా! ఆడు తారుపుగుల్లనాయాలు. తప్పుడు లంజాకొడుకు..." అంటూ నూకరాజు ఉద్రేకం పెంచుకొం




టున్నాడు. ఈసారి సాహసించి అమ్మడు అతడి చెయ్యిపట్టుకుంది.

ఇంతలో ఇంటర్వెల్ జనం నలుప్రక్కల నుండి వచ్చి చల్లగా ముంచేశారు. కనుమూసి తెరిచేలోగా వాళ్లో పెద్ద జనసందోహం నడుమ వున్నారు.

మూడు సినిమాలకు ఐదు పది నిముషాల తేడాలో ఒకే సమయంలో ఇంటర్వెల్ అవుతుంది. ఒక్కొక్కసారి ఆ తేడా తగ్గి మూడు హాళ్ల జనం ఒకేసారి షాపులమీద పడతారు. అలాంటప్పుడు సోడాల కీచు శబ్దాలతో, టీ దుకాణాల కేన్వాసులతో, పచారీ షాపుల పకోడీ అరపులతో రాసుకొని తీసుకొని సిగ్గులూ, బిడియాలు విడిచి రోడ్లు ఖరాబుచేస్తూ, తింటూ, తాగుతూ బొమ్మలకేసి, మనుషులకేసి ఆకలిగా చూస్తూ తమలోకి తాము చూసుకొనేవేళ ఎవరికి వాళ్లే ఏం మనుషులం అనుకోవడం జరుగుతుంది.

అలాంటివేళ అట్టి జనానికి అవతలివంక ముసలి దేవుడు దిమ్మెక్కిన తలతో తిమ్మిరెక్కిన శరీరంతో అక్కడక్కడ మంటలూ పోట్లూగా ఒక్కడే అరుగుమీద చతికిలబడి వున్నాడు.

మూకలు పలచపడే వేళకు ఎవరో ఇచ్చిన సోడా తాగి ఇంకెవరో వెదికి తెచ్చిన గుడ్డలేరుకొని ఇందులో ఇంకెందుకో గుబులుకొస్తున్న దుఃఖాన్ని అణచుకోలేక అణచుకొంటూ దెబ్బలపై దెబ్బలతో దుఃఖాలవెంట దుఃఖాలతో శోషిల్లుతున్న కట్టెనీడ్చుకొంటూ లాడ్జింగ్‌కేసి నడుస్తున్నాడు.

ఆ రెండోవంక ఆ జనానికల్లంత దూరాన ఎదురుగా వస్తున్న కాళీ రిక్షానాపి ఆ కుర్రదీ కుర్రాడూ అందులో కూర్చున్నారు. అమ్మడికి అక్కుర్లు బుక్కుర్లుగా వస్తున్న దుఃఖం ఆగడం లేదు. నూకరాజు ఆమెనూరడించడంలేదు. ఒకచేత ఆమెను పొదివి పట్టుకుని ఇంకోచేత నీటుగా మడచిన జేబురుమాలతో చిల్లిన తన క్రింది పెదివిని అద్దుకుంటున్నాడు. రిక్షా వెన్నెలలో దూరమయ్యింది. ●